




TELANGANA VANI TELUGU DAILY

R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక








సంపుటి: 16 | సంచిక : 100 | శుక్రవారం 07. 8. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00




## జార్ఖండ్ నిరుద్యోగులకు సీజేపీ మద్దతు

జార్ఖండ్‌లో ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ఆందోళన చేస్తున్న నిరుద్యోగ అభ్యర్థులకు సీజేపీ మద్దతు ప్రకటించింది. అవసరమైతే రాంచీకి వెళ్లి విద్యార్థుల ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొంటామని సీజేపీ చీఫ్ అభిజిత్ దీప్కే వెల్లడించారు.

## ఎట్టకేలకు దిగివచ్చిన మెటా



- ప్రధాని మోడీకి జుకర్ బర్గ్ క్షమాపణలు
- కంటెంట్ల బూస్ట్‌కు డబ్బులు తీసుకున్నట్లు అంగీకారం

## హార్మూజ్ తెరవకుంటే..

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హార్మూజ్ జలసంధిని సాధ్యమైనంత త్వరగా తెరవాలని, లేదంటే తీవ్రమైన దాడులు ఎదుర్కోవాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్‌తో తమ చర్చలు సానుకూలంగా సాగుతున్నా.. వాటిని ఆ దేశం బహిరంగంగా ఖండించడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు.





# ప్రపంచ స్థాయి మైనింగ్ టెక్నాలజీపై.. సింగరేణి దృష్టి

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- సింగరేణి భవిష్యత్తుకు గ్లోబల్ టెక్నాలజీ వినియోగం
- అటానమస్, టెలి-రిమోట్ టెక్నాలజీలపై అధికారుల పరిశీలన
- కార్మిక భద్రత, ఉత్పాదకత పెంపే ప్రధాన లక్ష్యం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో అమెరికాలో మైనింగ్ టెక్నాలజీ అధ్యయన పర్యటన



హైదరాబాద్ తెలంగాణ వాణి)

తెలంగాణ ప్రభుత్వం సింగరేణి సంస్థను ప్రపంచస్థాయి సాంకేతిక ప్రమాణాలతో అభివృద్ధి చేసి, భద్రత, ఉత్పాదకత, సామర్థ్యాల్లో దేశానికే ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ దిశగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ జిమ్కో సీనియర్ అధికారులతో కూడిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం అమెరికాలో విస్తృత అధ్యయన పర్యటన నిర్వహిస్తోంది. ఈ పర్యటనలో భాగంగా గురువారం టెక్సాస్, అరిజోనా రాష్ట్రాల్లోని ప్రపంచ ప్రఖ్యాత మైనింగ్ యంత్రాల తయారీ కేంద్రాలను బృందం సందర్శించింది. అంతర్జాతీయంగా అందుబాటులో ఉన్న అత్యాధునిక మైనింగ్ సాంకేతికతను సింగరేణిలో అమలు చేసి, గనుల్లో కార్మికుల భద్రతను మరింత బలోపేతం చేయడం, ఉత్పాదకతను పెంచడం, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సంస్థను సన్నద్ధం చేయడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశం. అరిజోనా రాష్ట్రంలోని టక్సన్‌లో ఉన్న కేటర్పిల్లర్ డెమాన్‌స్ట్రేషన్ అండ్ లెర్నింగ్ సెంటర్ను సందర్శించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని బృందం, స్వయంచాలిత, రిమోట్ కంట్రోల్ ఆధారిత భారీ మైనింగ్ యంత్రాల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించింది. ఓపెన్‌కాస్ట్ గనుల్లో వినియోగించే అత్యాధునిక యంత్రాల సాంకేతిక సామర్థ్యం, ఆపరేటర్ల శిక్షణ విధానం, భద్రతా ప్రమాణాలు, ప్రమాద నివారణ వ్యవస్థలపై నిపుణులతో సవివరంగా చర్చలు జరిపింది.



# దిల్లీకి కప్పం కట్టే పరిస్థితి మళ్లీ వచ్చింది

- దిల్లీ పార్టీల చేతిలో రాష్ట్రం మళ్లీ తల్లడిల్లుతోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- భౌగోళిక తెలంగాణ సాధించుకున్నాక కూడా సామంతుల్లా దిల్లీకి..
- నీరు పుష్కలంగా ఉన్నా కాళేశ్వరం, పాలమూరు పంపులను సీఎం రేవంత్‌రెడ్డి ఆన్ చేయడం లేదు
- నిధులు దిల్లీకి పంపడం తప్ప సీఎం చేస్తున్నది ఏమీ లేదు

హైదరాబాద్ తెలంగాణ వాణి)

దిల్లీ పార్టీల చేతిలో రాష్ట్రం మళ్లీ తల్లడిల్లుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నాక కూడా సామంతుల్లా దిల్లీకి కప్పం కట్టే పరిస్థితి మళ్లీ వచ్చిందని విమర్శించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేటీఆర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నీరు పుష్కలంగా ఉన్నా కాళేశ్వరం, పాలమూరు పంపులను సీఎం రేవంత్‌రెడ్డి ఆన్ చేయడం లేదని విమర్శించారు. నిధులు దిల్లీకి పంపడం తప్ప సీఎం చేస్తున్నది ఏమీ లేదని ఆరోపించారు.

## దమ్ముంటే నా వీడియోలు, ఆడియోలు బయటపెట్టండి



- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- మార్చి 2న తిరుచ్చి, జూన్ 1న శివమొగ్గలో పూజలు చేశాడో చెప్పాలి
- ఈ రాష్ట్రానికి ఎవరు శనో, ఎవరు దరిద్రమో ప్రజలు ఎన్నికల్లో తెల్చాలి
- లీగల్ నోటీసులకు భయపడమని ఏమైనా ఉంటే న్యాయ స్థానంలో కొట్లాడుతాం
- కమిటీకి అన్నీ చెప్పాల్సిన అవసరం సీఎంకు లేదు
- కో ఆర్డినేషన్ కమిటీకి అన్నీ చెప్పాల్సిన అవసరం ముఖ్యమంత్రికి లేదు
- దమ్ముంటే నా వీడియోలు బయట పెట్టాలి

## 'భవిష్యత్తు రాజకీయం ఎలా ఉంటుందో చెప్పలేం'..



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- పొత్తు ధర్మాన్ని విస్మరించి తమను అవమానిస్తే గతంలో బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు కూడా పడుతుంది
- "మేము పెద్దగా పదవులేమీ అడగడం లేదు.
- మేము ఎలాగైతే స్నేహధర్మం పాటిస్తున్నామో, కాంగ్రెస్ కూడా అలాగే నడుచుకోవాలని కోరుకుంటున్నాం"
- రాష్ట్రంలో బీజేపీ లాంటి మతోన్మాద పార్టీ అడుగుపెట్టకూడదు
- ఉద్దేశంతోనే గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చాం
- అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పద్ధతిలో చాలా మార్పులు కనిపిస్తున్నయి

## ధాన్యం మిల్లింగ్‌లో రూ.500 కోట్ల అక్రమాలు



- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు
- 2023 నుంచి మిల్లర్లకు ఇచ్చిన ధాన్యం-వచ్చిన బియ్యం
- కస్టమ్ మిల్లింగ్ ధాన్యం ప్రభుత్వానికి రాలేదు
- ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం జరిగిందని సమాచారం సమగ్ర వ్యవస్థ ఏర్పాటు చేయండి:
- పారదర్శకమైన, సమర్థవంతమైన, జవాబుదారీతనంతో కూడిన ధాన్యం

## ఉప్పొంగుతున్న కృష్ణమ్మ

- జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు..
- తీర ప్రాంత ప్రజలకు అధికారుల హెచ్చరికలు
- సరిహద్దు కృష్ణ బ్రిడ్జి వద్ద ఆహ్లాదకర దృశ్యాలు



ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న ఎడతెరిపి లేని భారీ వర్షాల కారణంగా కృష్ణానది ఉప్పొంగి ప్రవహిస్తోంది. కర్ణాటక పరివాహక ప్రాంతాల నుంచి భారీగా ప్రవాహం రావడంతో కృష్ణా, భీమా నదుల్లో వరద ఉధృతి గణనీయంగా పెరిగింది. గుర్జాపూర్ బ్యారేజీ తో పాటు యాదగిరి జిల్లా భీమా నదిపై ఉన్న గుగ్గల్ బ్యారేజీలకు వరద నీరు పోటెత్తింది.



## నీట్‌లో పెన్, పేపర్ విధానానికి స్వస్తి

- జేఈఈ తరహాలో కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్ష
- నందన్ నీలేకని నేతృత్వంలోని హైపవర్ టాస్క్‌ఫోర్స్ సిఫార్సుల మేరకు తుది నిర్ణయం
- నీట్-యూజీ నిర్వహణపై దాఖలైన పిటిషన్లపై విచారణ
- తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది..

## బట్టకాల్చి మీదేస్తే ఊరుకునేది లేదు..

- బీఆర్ఎస్ ముఖ్యనేత, మాజీ మంత్రి హరీశ్ రావు
- ఈ ఆధునిక యుగంలో కూడా రాష్ట్రంలో వర్షాలు కురవద్దంటూ తాను క్షుద్రపూజలు చేశానని కాంగ్రెస్ నేతలు తనపై నిందలు
- రాజకీయాల్లో విమర్శలకు కూడా ఓ హద్దంటూ ఉంటుంది
- ఏదిపడిదే అది బట్టకాల్చి మీదేస్తే తాను ఊరుకునే రకం కాదు
- ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపినందుకే..
- కాంగ్రెస్ నేతలపై క్రిమినల్ సూట్, పరువు నష్టం కేసును వేయబోతున్నా..
- మెయిన్ లీగల్ యాక్షన్‌కు ఇంకా 30 రోజుల టైమ్ ఉంది
- కాంగ్రెస్ పార్టీ తప్పిదాలు, స్కాములను ఎత్తిచూపుతున్న నేపథ్యంలోనే రాజకీయంగా ఎదుర్కోలేక తనపై బురదజల్లేందుకు, డైవర్షన్
- పాలిటిక్స్ కాంగ్రెస్ నేతలు పాల్పడుతున్నారని ఫైర్



తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక



## దేవాలయాల అభివృద్ధికి టెండర్ ఆమోదం కోరిన జి. విట్టల్‌రెడ్డి



**నిర్మల్ - ముధోల్: ఆగస్టు 06 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్‌రెడ్డి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హైదరాబాద్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో కలిసి ముధోల్ నియోజకవర్గంలోని పలు దేవాలయాల అభివృద్ధి పనులకు టెండర్ ఆమోదం ఇచ్చి త్వరితగతిన పనులు ప్రారంభించాలని కోరారు. ఇప్పటికే పరిపాలనా అనుమతులు పొందిన దేవాలయాలకు టెండర్ ఆమోదం మంజూరు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే నిర్మల్ జిల్లా కుబీర్ మండలం బ్రహ్మేశ్వర్ గ్రామం, భైంసా మండలం లింగ గ్రామంలోని మహాదేవ ఆలయాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా దేవాలయాల అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులకు నియోజక వర్గ ప్రజల తరుపున జి. విట్టల్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి



**నిర్మల్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులతో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకలలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, వెనకబడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఈడి ఎస్సి కార్పొరేషన్ శంకర్, డిఈఓ భోజన్న, జిల్లా ఖజానా అధికారి సరోజ, ఎల్డిఎం రామ్ గోపాల్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శతావధానం కార్యక్రమం విజయవంతం చేయండి

**మందమర్రి ఆగస్టు 06 (తెలంగాణ వాణి)**



మంచిర్యాల జిల్లా సాహితి సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఈనెల 8,9,10వ తేదీలలో మంచిర్యాల పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ (మార్వాడి) మందిరంలో డాక్టర్ మారేపల్లి వెంకటరమణ శతవధానశీ కార్యక్రమం ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు దండ నాయకుల వామన్ రావు,అల్లాడి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సాగే ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు, కళాకారులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## మందమర్రిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**మందమర్రి ఆగస్టు 06 (తెలంగాణ వాణి)**
మందమర్రిలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగడి బజార్ ఏరియాలోని పద్మశాలి భవన్‌లో గురువారం తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా సంక్షేమ అధికారి రఫిఖాన్ పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భిణీ మహిళలకు శ్రీమంతం, ఇటీవల పదవీ విరమణ పొందిన అంగన్వాడీ ఆయాలకు ఘన సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జ సీడీపీఓ విష్ణుప్రియ, సూపర్వైజర్ స్వప్న, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు



**లక్షెట్టిపేట, ఆగస్టు 06 (తెలంగాణ వాణి).**
తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ దొంత అంజలి, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్పాంజలి ఘటించి ఆయన తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దొంత అంజలి, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాలను, నీళ్లు, నిధులు, నియామకాలలో జరిగిన వివక్షను ప్రజలకు స్పష్టంగా వివరించిన మహానీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. విద్యార్థి దశ నుంచే తెలంగాణ ఆకాంక్షను ప్రజల్లో నాటుతూ, జీవితాంతం ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కృషి చేశారని గుర్తు చేశారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి ఆయన వేసిన పునాదులే ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి బాటలు వేసాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్ పర్సన్ మోత్కూరి రాజేశ్వరి, వార్డు కౌన్సిలర్లు , కొ ఆప్షన్ మెంబెర్స్ , మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## పెద్ద కోత లేకుండానే శస్త్రచికిత్సలు సాధ్యం: డాక్టర్ మనీషా జోషి

**నిజామాబాద్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఆధునిక వైద్య రంగంలో ఇంటర్వెన్షన్ రేడియాలజీ ద్వారా శరీరంపై పెద్ద కోతలు, మచ్చలు లేకుండానే అనేక క్లిష్ట వ్యాధులకు చికిత్స అందించవచ్చని యశోద ఆసుపత్రి హైదరాబాద్ న్యూరో ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ మనీషా జోషి తెలిపారు. గురువారం నిజామాబాద్‌లో యశోద మెడికల్ సెంటర్స్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఎక్స్‌రే, యాంజియోగ్రఫీ, సీటీ స్కాన్, ఎంఆర్ఐ, అల్ట్రాసౌండ్ వంటి ఆధునిక ఇమేజింగ్ సాంకేతికతతో చిన్న సూది రంధ్రం ద్వారా చికిత్సలు నిర్వహించడం ఇంటర్వెన్షన్ రేడియాలజీ ప్రత్యేకత అని వివరించారు. మెదడులో రక్తనాళాలు మూసుకుపోవడం వల్ల వచ్చే బ్రెయిన్ స్ట్రోక్‌కు మెకానికల్ థ్రాంబెక్టమీ, యాంజియోప్లాస్టీ, స్టెంటింగ్ వంటి విధానాలతో చికిత్స అందించవచ్చని తెలిపారు. అలాగే మెదడులోని రక్తనాళాల ఉబ్బరం (అన్యూరిజం)కు కాయిలింగ్, స్టెంటింగ్ ద్వారా ప్రాణాంతక రక్తస్రావాన్ని నివారించే అవకాశం ఉందన్నారు.ఊపిరితిత్తులు, పొత్తికడుపు, కాళ్ల రక్తనాళాల సమస్యలు, కణితులు, గర్భాశయ ఫైబ్రాయిడ్లు, ప్రోస్టేట్, థైరాయిడ్




వ్యాధులకు కూడా అతి తక్కువ కోతతో చికిత్సలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సాంప్రదాయ శస్త్రచికిత్సలకు ప్రత్యామ్నాయంగా ఇంటర్వెన్షన్ రేడియాలజీ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఈ సేవలు హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ శ్రీరామ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా విట్టల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నిర్మల్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విట్టల్ రెడ్డి జన్మదినాన్ని నిర్మల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. తానూర్‌లో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేయగా, భైంసాలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి యాచకులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు విట్టల్ రెడ్డి ప్రజాసేవలను కొనియాడుతూ, ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.



## సదాసేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుక్కులు పంపిణి

**మందమర్రి ఆగస్టు 06 (తెలంగాణ వాణి)**
మందమర్రి పట్టణంలో ని మేదర్ బస్తి ఎంపీపీ ఎస్ పాఠశాలలో సదా సేవ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సదా సేవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు. సంగి సంతోష్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని వీరిని మనందరం మంచి మార్గంలో నడిపిస్తూ వాళ్ళ ఎదుగుదలకు తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొగరి నరేష్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## సింగరేణిలో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి



**మందమర్రి, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సింగరేణి ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనకు జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి (బ్రాంచ్ సెక్రటరీ) సలేంద్ర సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ సిహెచ్. అశోక్, మందమర్రి ఏరియా ఉన్నత అధికారులు, సీనియర్ పిఓ సత్యనారాయణ, వివిధ విభాగాల అధిపతులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బంగారు భవిష్యత్ చూపేలా బోధించాలి: డీఐఈఓ

**నిజామాబాద్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాట వేసేలా అధ్యాపకులు బోధన చేయాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ సూచించారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన రెండు రోజుల ఓరియంటేషన్ శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని అన్నారు. తెలుగు, హిందీ, సివిక్స్, ఎకనామిక్స్ సబ్జెక్టుల అధ్యాపకులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు నర్సయ్య తదిరులు పాల్గొన్నారు. అంతకు ముందు ప్రొఫెసర్ జయశంకర్ జన్మదినం సందర్భంగా జిల్లా ఇంటర్ విద్య అధికారి



తిరుమలపుడి రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్, పలువురు అధ్యాపకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

### జయంతి వేడుకలో కలెక్టర్ భవేష్ మిశ్రా



**నిజామాబాద్, ఆగస్టు 06 : (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ భవేష్ మిశ్రా ముఖ్య అతిథిగా విచ్చేసి, ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆచార్య జయశంకర్ అందించిన సేవలను కొనియాడారు. తెలంగాణ భావజాలాన్ని ఎంతో గొప్పగా ముందుకు తీసుకెళ్లిన మహనీయుడని ప్రశంసించారు. 1969 ఉద్యమంతో పాటు మలి విడత ఉద్యమం లోనూ ప్రజలను ప్రత్యేకించి విద్యార్థులు, యువతను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధనే ఆశ, శ్వాసగా ఆరు దశాబ్దాల పాటు సుదీర్ఘంగా అలుపెరుగని కృషి చేస్తూ ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహిస్తోందని, వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టారని అన్నారు. ఆ మహనీయుడి ఆశయాల సాధనకు అన్ని వర్గాల వారు సమిష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కాగా, అంతకుముందు కంటేశ్వర్ చౌరస్తాలో గల ఆచార్య జయశంకర్ విగ్రహానికి అదనపు కలెక్టర్ వి.భుజంగరావు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల బాధ్యులు ప్రొఫెసర్ జయశంకర్ సేవలను శ్లాఘిస్తూ, జయంతి వేడుకలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీఆర్ఓ గీత, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సందీప్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారిణి రజిత, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## గానుగాపూర్ దత్త క్షేత్రంలో ఐదో చాతుర్మాస దీక్షలు

**ఎల్లారెడ్డి, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
గానుగాపూర్ శ్రీ దత్త క్షేత్రంలో శ్రీ శ్రీ శ్రీ సుదర్శన ఆశ్రమ దండి స్వామీజీ ఆధ్వర్యంలో ఐదో చాతుర్మాస దీక్షలు కొనసాగుతున్నాయి. గురుపూర్ణిమ (జూలై 29) నుంచి భాద్రపద పౌర్ణమి (సెప్టెంబర్ 26) వరకు రెండు నెలలపాటు జరిగే ఈ దీక్షలు అమరజ--భీమ సంగమ తీరంలో నిర్వహిస్తున్నారు. లోకకళ్యాణం కోసం ఈ దీక్షలు చేపట్టినట్లు దండి స్వామీజీ తెలిపారు. క్షేత్రాన్ని సందర్శించే భక్తులకు ఫలహారం, భోజన వసతి కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి



**ఆదిలాబాద్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
జిల్లా కలెక్టరేట్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా జయ శంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమానికి జయశంకర్ అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి ప్రజా సంక్షేమం, జిల్లా అభివృద్ధికి కృషి చేయడమే నిజమైన నివాళి అని అన్నారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, డిఆర్ఓ స్రవంతి, ఏవో ఎస్తేర్ వర్ణ, జిల్లా బీసీ సంక్షేమాధికారి డి. సోనియా, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు షీ టీం నిరంతర సేవలు: ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
మహిళలు, బాలికల భద్రతకు షీ టీం నిరంతరం సేవలందిస్తోందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. జూలై నెలలో ఆకతాయిలపై 95 ఈ-పెట్టీ కేసులు, ఒక ఎఫ్ ఐఆర్ నమోదు చేసి, 23 మందికి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు వెల్లడించారు. అలాగే జిల్లాలో 71 అవగాహన కార్యక్రమాలు, 157 హాట్‌స్పాట్లలో ప్రత్యేక నిఘా, 57 గ్రామాల్లో భద్రతా చైతన్య కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన షీ టీం సిబ్బందిని ఎస్పీ ప్రశంసాపత్రాలతో సత్కరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) పి. మౌనిక, , ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, షీ టీం ఇన్‌చార్జి బి. సుశీల, వాణిశ్రీ, షీ టీం సిబ్బంది రోహిణి తదితరులు పాల్గొన్నారు.

## 'సంఘటన్ శ్రీజన్ అభియాన్'లో ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి)**
కాంగ్రెస్ పార్టీ బలోపేతం లక్ష్యంగా నార్నూర్, గాదిగూడ మండలాల్లో నిర్వహించిన 'సంఘటన్ శ్రీజన్ అభియాన్' సమావేశాల్లో ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్, ఆత్రం సుగుణక్క, మాజీ ఎంపీ సోయం బాపూరావుతో కలిసి ఆయన సమావేశాల్లో పాల్గొని, వర్గ విభేదాలకు తావులేకుండా సామాజిక న్యాయం, పారదర్శకతతో మండల కమిటీలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజీద్ ఖాన్, సుగుణక్క,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి, పి ఏ సి మెంబర్ ఏలేటి అశ్విన్ రెడ్డి, డిసిసి కార్యవర్గ సభ్యులు ,మాజీ టీటీడీ బోర్డ్ మెంబెర్ అనిల్ ,సిరికొండ మండల అధ్యక్షులు కంచం లక్ష్మణ్, గాదిగూడ మండల అధ్యక్షులు సీడం వామన్, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మండల కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.25 వేల విరాళం




**భైంసా, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
నిర్మల్ జిల్లా కామోల్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో నిర్మించనున్న కళ్యాణ మండపానికి జీడీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఎండీ డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ రూ.25 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలకు తమ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్‌లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షే ఉద్యమానికి అసలైన బలమని చాటిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. జయశంకర్ సిద్ధాంతాలు యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయ సాధనకు బీఆర్ఎస్ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు సాంబశివ రెడ్డి, అంజన్ కుమార్ యాదవ్, వేముల శ్రీనివాస్, ధర్మా రెడ్డి, బాల్ రెడ్డి, సాయిరెడ్డి సురేందర్ రెడ్డి, టీఎస్. రెడ్డి, నర్సింహా రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, బెంబడి బుచ్చి రెడ్డి, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళీ యాదవ్, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవాలు



**వనపర్తి, ఆగస్టు 7 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా వనపర్తి జిల్లా నర్సింగాయపల్లి ఏరియా ఆసుపత్రిలో డీడబ్ల్యూఓ సుధారాణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓలు అమృతమ్మ, రాజ్యలక్ష్మి, ఏసీడీపీఓ లిఖిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత, పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించడం వల్ల కలిగే ప్రయోజనాలు, తొలి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. తల్లిపాలు శిశువుల ఎదుగుదల, మెదడు అభివృద్ధి, రోగనిరోధక శక్తి పెంపుకు ఎంతో అవసరమని వివరించారు. అలాగే గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులు వారికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ జి పద్మ, డి నీరజ విద్యుల్లత, శారద లక్ష్మి, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

## తెలంగాణ మహనీయులకు ఘన నివాళులు




**వనపర్తి, ఆగస్టు 6, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ కళాశాల బాలుర వసతిగృహం (బి)లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సర్ జయంతి, ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి పసుల సత్యనారాయణ యాదవ్ విద్యార్థులతో కలిసి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం మహనీయులు చేసిన త్యాగాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. వసతి గృహంలోని సౌకర్యాలను సక్రమంగా వినియోగించుకుంటూ, సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి అరవింద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ తన జీవితాన్నంతా అంకితం చేశారని, ఆయన ఆశయాలను ప్రతి విద్యార్థి కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డే వాచ్ మన్ శ్రీనివాసులు, సిబ్బంది సుజాత, ఎల్లయ్య, నాగమ్మతో పాటు వసతిగృహ విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యత లోపాలతో డ్రెయిన్, సోక్‌పిట్ నిర్మాణం

- నిర్మాణం పూర్తి కాక ముందే పగిలిన సిమెంట్ రింగులు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ



**రాజపేట, ఆగస్ట్ 06(తెలంగాణ వాణి విలేకరి)**
రాజపేట మండలంలోని కుర్రారం గ్రామంలో స్వచ్ఛ భారత్ మిషన్ కింద సుమారు రూ. 1.20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న డ్రెయిన్, సోక్‌పిట్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని గ్రామస్థులు ఆరోపించారు. తక్కువ నాణ్యత గల సిమెంట్ రింగులను ఉపయోగించడం వల్ల పని పూర్తికాకముందే అవి పగిలి పోయాయని తెలిపారు. నాణ్యతలేని సామగ్రితో నిర్మాణం చేపట్టడం వల్ల ప్రభుత్వ నిధులు వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు వెంటనే పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, లోపాలకు బాధ్యులైన వారిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

# రూ.8 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఇల్లందకుంట, ఆగస్టు 6 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమాన్ని ప్రతి గడపకు, అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికి చేరవేస్తోందని హుజూరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం ఇల్లందకుంట మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఆయన సుమారు రూ. 8 లక్షల విలువైన 24 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం శ్రీరాములపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, పలు గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట దేవాలయ చైర్మన్ రామారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కుమార్, జిల్లా అధికార ప్రతినిధులు, డైరెక్టర్లు,



వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎంపీడీవో



**నాగిరెడ్డిపేట మండలం ఆగస్టు 6:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని బొల్లారం గ్రామంలో గురువారం రోజున ఇందిరమ్మ ఇంట నిర్మాణాలను అంగన్వాడి కేంద్రాలను గ్రామం నర్సరీని ఎంపీడీవో గంగాధర్ పరిశీలించారు . ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పనులను తొందరగా పూర్తి చేసుకోవాలని సూచించారు . వేగంగా పూర్తి చేసుకుని ప్రభుత్వం నుండి పొందే లబ్ధిని చేకూర్చుకోవాలని తెలిపారు . ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణయిత గడువులోగా పనులు పూర్తి చేసుకోవాలి . అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామ నర్సరీ పరిశీలించి మొక్కలను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు . గ్రామ కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు

## పల్లె దవాఖానకు వైద్యుడిని నియమించాలి: సీపీఎం

**చౌటుప్పల్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామ పల్లె దవాఖానకు వెంటనే ప్రభుత్వ వైద్యుడిని నియమించి, పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని సీపీఎం డిమాండ్ చేసింది.గురువారం గ్రామంలోని పల్లె దవాఖాన, ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రాగీరు కృష్ణయ్య మాట్లాడుతూ, దవాఖానలో శాశ్వత వైద్యుడు, మందుల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే 'మన ఊరు--మన బడి' కింద మంజూరైన పాఠశాల భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి, విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న యూనిఫాంలను వెంటనే పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు పొట్ట శ్రీనివాస్, బోదాసు వెంకటేష్, ఉపసర్పంచ్ బోదాసు




స్వాతి, వార్డు సభ్యురాలు నక్క జయసుధ, పార్టీ నాయకులు పొట్ట సాంబశివుడు, రాగీరు యాదయ్య, వనం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా: అంగన్‌వాడీ టీచర్

**హుజూర్‌నగర్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
హుజూర్‌నగర్ పరిధిలోని మల్లన్ననగర్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ దగ్గుపాటి శాంతారాజ్యం మాట్లాడుతూ, "తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా" అని పేర్కొన్నారు. పుట్టిన తర్వాత తొలి ఆరు నెలల వరకు శిశువుకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని, ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదని తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాశన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. కాజ్మీయ. ప్రియాంక .సైదులు .పద్మ సత్యవతి. సంధ్యారాణి పార్వతమ్మ రుక్సానా తదితరులు పాల్గొన్నారు

## బొలెద్దు జయరాజు మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు: సాముల శివారెడ్డి

**హుజూర్‌నగర్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
హుజూర్‌నగర్ పరిధిలోని గోవిందపురం 9వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు బొలెద్దు జయరాజు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాముల శివారెడ్డి ఆయన నివాసానికి వెళ్లి



భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ, జయరాజు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బొలెద్దు ధనమ్మ, జైలు, ఇటీవల బెంజిమెన్, కంకణాల పుల్లయ్య, విమన్ తదితరులు పాల్గొన్నారు

## ఎక్సైజ్ అధికారుల దాడులు 10 లీటర్ల సారా సీజ్



**హుజూర్ నగర్ ఆగస్టు 6 తెలంగాణ వాణి**
హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో పాలకీడు మండలం జానపాడు గ్రామ శివారులోనే మహంకాళి గూడానికి చెందిన బాణావత్ లక్ష్మయ్య తన హోండా యాక్టివా పై సారా తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారి దివ్య ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 10 లీటర్ల సారాలు స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేశారు .ఇట్టి దాడుల్లో .ఎస్సై దివ్య సిబ్బంది .నాగరాజు. రమణ. డ్రైవర్ నరేష్ పాల్గొన్నారు



## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

**చౌటుప్పల్ ఆగస్టు 6 (తెలంగాణ వారి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి లో మాజీ సర్పంచ్ దయాకర చారి ఆధ్వర్యంలో గురువారం ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ సారు 92వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్, కౌన్సిలర్లు ఉదరి యాదయ్య , గడ్డం ఇందిరా రాజరత్నం, నాయకులు అరిగే కిష్టయ్య, బొడ్డు ముత్యం , ఉదరి శ్యామ్ సుందర్, రావుల ముత్యాలు, ఉదయ్ కిషోర్, ఎండి అస్లం,మహిళా నాయకురాలు వీరమల్ల బేబీ ,నిమ్మల ఆచ్చయ్య , బొంగు స్వామి,రాగిరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో జయశంకర్ జయంతి



**డిండి ఆగస్టు 6( తెలంగాణ వాణి ప్రతినిధి )**
డిండి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ ఉద్యమానికి గొంతు గా నిలిచిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేజన్న, కార్యాలయ సిబ్బంది జహీర్ బేగు, వివేక్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన బిడ్డకు ముర్రుపాలు శ్రేష్ఠం

**మల్లాపూర్, ఆగస్టు06 (తెలంగాణ వాణి)**
మండలంలోని ముత్యంపేటలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తేలు



నరేష్ మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే గంటలోపు ముర్రుపాలు పట్టడం వల్ల బిడ్డకు వంద రెట్లు రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. అనంతరం అంగన్వాడి పౌష్టికాహారాన్ని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తేలు నరేష్, పంచాయతీ సెక్రటరీ మురళి, వైద్య సిబ్బంది, అంగన్వాడి ఉపాధ్యాయులు ఆమెటి శ్రీలత, దాసరి లక్ష్మి, ఆశా వర్కర్లు, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.



## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

**వనపర్తి, ఆగస్టు 6 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కొత్తకోట వసతి గృహంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ అధికారి సంతోష్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని దేశ విదేశాల్లో వివరించారని తెలిపారు. జయశంకర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకుని వాటిని సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి: ఎంపీడీవో



**చిలుకూరు, ఆగస్టు 6 (తెలంగాణ వాణి)**
ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా చిలుకూరు ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన బోధించిన విద్య, సామాజిక చైతన్యం, ప్రజాసంక్షేమ విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏటి కృష్ణ జన్మదిన సందర్భంగా నోటు పుస్తకాల పంపిణీ



**డిండి ఆగస్టు 6 ( తెలంగాణ వాణి ప్రతినిధి)**
బీజేపీ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఏటి కృష్ణ జన్మదినం సందర్భంగా మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు పున్న దినేష్, నల్లగంతుల వెంకటయ్య,మల్లేపల్లి మండల బీజేపీ అధ్యక్షులు భరత్,స్కూల్ హెడ్ మాస్టర్ రామారావు, డిండి బీజేపీ పట్టణ అధ్యక్షులు సాయి గౌడ్, డిండి వార్డు సభ్యులు అమృత, బీజేవైఎం నాయకులు గోపీ, ఆనంద్, అంజి, జింక,సాయి యాదవ్, రాకేష్, భాస్కర్, ఫసిన్, లక్కీ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రుడికి ఆర్థిక చేయూత అందించిన రైల్వే ఉద్యోగి



**వీణవంక, ఆగస్టు 6 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తన బాల్యమిత్రుడు నేరెళ్ల శ్రీరామ్‌కు రైల్వే ఉద్యోగి తుమ్మల చంద్రశేఖర్ రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు. బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్న శ్రీరామ్ చికిత్స కోసం ఇప్పటికే రూ. 12 లక్షల వరకు ఖర్చువడంతో కుటుంబం ఆర్థిక సంక్షోభంలో పడింది. ఈ విషయం తెలుసుకున్న చంద్రశేఖర్ ఆయన నివాసానికి వెళ్లి ఆర్థిక సాయం అందజేసి, దాతలు కూడా ముందుకు వచ్చి శ్రీరామ్‌కు సహాయం చేయా లని విజ్ఞప్తి చేశారు. చంద్రశేఖర్ సేవాభావాన్ని స్థానికులు అభినందించారు.

## జగిత్యాల జిల్లాలో ఏసీబీ వలలో గ్రామ జీపీఓ

**జగిత్యాల: ఆగష్టు 6 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల జిల్లా మెట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో గురువారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిర్వహించిన ట్రాప్‌లో గ్రామ జీపీఓ రాజేష్ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఆత్మకూరు



గ్రామానికి చెందిన రైతు గుజకర్ల మల్లేష్ భూమి పట్టా పాస్‌బుక్‌లో పేరు మార్పు చేసేందుకు దరఖాస్తు చేసుకోగా, పని చేయడానికి జీపీఓ రాజేష్ రూ. 5,000 లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో బాధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ అధి ,కారులు పక్కా ప్రణాళికతో మెట్‌పల్లి తహసీల్దార్ కార్యాల యంలో ఉచ్చుపన్ని, రైతు నుంచి రూ. 5,000 లంచం తీసు కుంటుండగా జీపీఓ రాజేష్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటనపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అయితే అధికారిక వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

# శిశు ఆరోగ్యానికి తల్లిపాలే శ్రీరామరక్ష



**పెద్దపల్లి, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం సోమనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ అనిల్ కుమార్, డీహెచ్ఈడబ్ల్యూతో పాటు డీఎంసీ డాక్టర్ అరుణ పాల్గొని, పుట్టిన గంటలోపే జున్ను పాలు పట్టించడం, తొలి ఆరు నెలలు కేవలం తల్లిపాలే ఇవ్వడం వల్ల శిశువులకు రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యకరమైన ఎదుగుదల సాధ్యమవుతుందని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ గుంట బాపు,మండల ఉప సర్పంచ్ల ఫోరమ్ ఉపాధ్యక్షుడు ఏర్రోజు సత్యనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి కిషోర్, స్థానిక వార్డు సభ్యులు, ఏఎన్ఎమ్ పి. లలిత, ఆశా కార్యకర్త ఎన్. రత్నకుమారి, అంగన్‌వాడీ టీచర్, ఆయా పాల్గొన్నారు. అలాగే గ్రామానికి చెందిన సున్నా నుండి 5 సంవత్సరాల పిల్లల తల్లులైన టి. మౌనిక, టి. మానస, టి. నర్మద, టి. సమత, జి. రమ్య, ఎ. మౌనిక, ఎం. మౌనిక, ఎ. అమల, ఎస్. లక్ష్మితో పాటు పలువురు తల్లులు, చిన్నా రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆగస్టు 10 జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి: సీఐటీయూ

**కొమురవెల్లి, ఆగస్టు 6 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఈ నెల 10న నిర్వహించే జైలు భరో కార్యక్రమాన్ని కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శెట్టిపల్లి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. ౧రువారం తెలంగాణ గ్రామపంచాయతీ యూనియన్--సీఐటీయూ మండల కమిటీ ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసింది. అనంతరం సత్తిరెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని ఆరోపించారు. లేబర్ కోడ్‌లు, విద్యుత్, విత్తన చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న జరిగే జైలు భరో కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ



యూనియన్ మండల నాయకులు పరుశరాములు రోడ ్డనరసింహులు తాడూరి రాజలింగం సార్ల శ్రీను పుష్ప మల్లేశం యాదవ తదితరులు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులు



**టేక్మాల్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి)**
తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా టేక్మాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భక్తుల వీరప్ప మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలు, ఉద్యమ స్ఫూర్తి భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువత జిల్లా నాయకులు నాయి కోటి భాస్కర్, మైనార్టీ నాయకులు మహమ్మద్ సలీం, సిద్దయ్య, చింత రవి. డాక్టర్ సాయి, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం, బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు, అనంతరం ప్రజా గాయకులు స్వర్గీయ గద్దర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు,

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనే నిజమైన నివాళి: ఎంపీడీఓ

**రాయికోడ్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో గురువారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎంపీడీఓ మాసూద్ షరీఫ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనకు భావజాల పునాది వేసిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనే నిజమైన నివాళి అని పేర్కొంటూ, తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, ఏపిఓ రమేష్,అనిల్,శ్యామ్,ప్రసాద్,



విట్టల్,రాయిపల్లి సర్పంచ్ బస్వరాజ్ పాటిల్, రాయికోడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మోహన్, రాజు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# జాతరలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం



యాదవ్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, కౌన్సిలర్ వెంకటేష్, ఆంజనేయులు, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, మేరాజ్ ఖాన్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పాలనలో సామాజిక న్యాయం కరువు : చాడ వెంకటరెడ్డి

**కార్పొరేట్ శక్తులకే కేంద్రం అండ అని విమర్శ**

**కరీంనగర్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తోందని సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే, మాజీ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి విమర్శించారు. గురువారం కరీంనగర్ పద్మనగర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా వ్యతిరేక విధానాల ప్రచార జాతాను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, ఆదానీ--అంబానీలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని, పెట్రోల్, డీజిల్, గ్యాస్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిరుద్యోగం పెరగడంతో యువత భవిష్యత్తు ఆందోళనకరంగా మారిందని పేర్కొన్నారు. రైతులకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) కల్పించాలని, మహిళా రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని, కార్మికుల హక్కులను పరిరక్షిస్తూ సమాన పనికి సమాన వేతనం అమలు



చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బ్యాలెట్ పేపర్ విధానంలో ఎన్నికలు నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలు మంజూరు చేయడంతో పాటు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఎన్నికల హామీ మేరకు పెన్షన్లు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, అందె స్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనే నిజమైన నివాళి: కలెక్టర్

**జగిత్యాల, ఆగస్టు 6 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జిల్లా కలెక్టరేట్‌లో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర వ్హించారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, అధికారులు, ఉద్యోగులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనకు భావజాల పునాది వేసిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ్ గౌడ్, జిల్లా అధికారులు, వివిధ శాఖల



సిబ్బంది పాల్గొన్నారు.

## రేగుంట పోచమ్మకు గంగపుత్రుల బోనాలు



**మెట్‌పల్లి:ఆగస్టు06; (తెలంగాణ వాణి)**
ఆషాడ మాసం సందర్భంగామెట్‌పల్లి పట్టణంలో గంగపుత్ర సంఘాల ఆధ్వర్యంలో రేగుంట ఉడుగుల పోచమ్మ తల్లికి గురువారం గంగపుత్రులు బోనాలు సమర్పించారు.ఈసందర్భంగా గంగపుత్రులు గొల్లైనలతో పట్టణంలో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించి డప్పు చప్పుల్లతో గంగపుత్ర యువకులు,గంగపుత్రమహిళలు రేగుంట పోచమ్మ ఆలయంకు చేరుకొని బోనాలు సమర్పించి చల్లగా చూడామ్మ అంటూ వేడుకున్నారు.ఈకార్యక్రమంలో గంగపుత్ర నాయకులు పర్మి నర్సయ్య, మాన్కాల పోచయ్య, తోపరపు నాగయ్య,ఆర్మూర్ రాజేష్,పర్రె సంతోష్ కుమార్, ఆర్మూర్ నరేందర్ ,పారిపెల్లి కిషన్,చింతకింది సురేష్,పారిపెల్లి శంకర్,కిషోర్, సుభాష్,రవి,దీపక్, గోపాల్,పర్రె లక్ష్మణ్,రమేష్,తులసి, బబ్బిలి శ్రీను,వాల్గోట్ సాయిలు,ఆర్మూర్ నితీష్, పారిపెల్లి భరత్,రాజేష్, వసంత్,బలరాం,ఆర్మూర్ అశోక్,వాల్గోట్ చిన్నయ్య,కల్లెడ రవికుమార్, ప్రవీణ్, వినయ్,మహేష్, వాల్గోట్ రాహుల్,లోకేష్, నవీన్,ఆర్మూర్ కృష్ణవంశీ, రవి,అరవింద్, వంశీ,పవన్, పృధ్వీరాజ్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, ఆగస్ట్6(తెలంగాణ వాణి)**
పంద్రాగస్టు వేడుకలు ప్రోటోకాల్ ప్రకారం నిర్వహించాలని, వేదిక వద్ద సీటింగ్, తాగునీరు, టెంట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, పార్కింగ్, విద్యుత్ తదితర సౌకర్యాలు ముందుగానే కల్పించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.వర్షం వచ్చినా కార్యక్రమానికి అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేయాలని, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, అంబులెన్స్, ఫైర్ ఇంజిన్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు.ప్రభుత్వ శాఖల పనితీరును ప్రతిబింబించే స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని, వ్యవసాయం, వైద్య, గృహనిర్మాణం, ఆర్టీసీ, సెర్ప్, మెప్మా, ఫిషరీస్ తదితర శాఖలు ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించాలని ఆదేశించారు.స్వాతంత్ర్య సమరయోధులు, అతిథులు, విద్యార్థులు, మీడియాకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను ప్రశంసా పత్రాలకు ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకలు



**హుజూరాబాద్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి)**
: హుజూరాబాద్‌లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలను అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవాధ్యక్షుడు జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్న మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ప్రతిపాదించిన నీళ్లు--నిధులు--నియామకాలు సిద్ధాంతమే తెలంగాణ రాష్ట్ర సాధనకు పునాదిగా నిలిచిందని పేర్కొన్నారు. జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని పాలించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పూలే కమిటీ అధ్యక్షుడు చెల్లూరి రఘు చారి బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, జాతీయ బీసీ సంక్షేమ హుజురాబాద్ నియోజకవర్గం మహిళా జనరల్ సెక్రెటరీ దేవ సాని ప్రియదర్శిని, కొలిపాక క్రాంతి కుమార్, సొల్లు శంకర్, తిప్పారపు భువనచంద్ర, ఎస్ సృజన, కాలేశ్వరం సాల్మన్, పోతారపు అశోక్, పోగు సమ్మయ్య తదితరుల పాల్గొన్నారు.

## కేశవపట్నంలో వరుస చోరీలు, విధ్వంస ఘటనలు





**శంకరపట్నం, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
మండలంలోని కేశవపట్నంలో గుర్తుతెలియని వ్యక్తుల చోరీలు, విధ్వంస చర్యలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల కరీంపేటకు చెందిన యువకుడిపై దాడి జరగగా, హైవే పక్కన ఉన్న దుకాణంలో చోరీ జరిగినట్లు బాధితులు తెలిపారు. తాజాగా అంబేద్కర్ విగ్రహం సమీపంలో వలస జీవి ఈశ్వర్‌కు చెందిన గప్‌చుప్ బండిని గుర్తుతెలియని వ్యక్తులు కూలదోసి, సామగ్రిని చెల్లాచెదురు చేశారు. సంఘటన స్థలంలో బీరు సీసాలు, తినుబండారాల అవశేషాలు గుర్తించినట్లు బాధితుడు తెలిపాడు. ఇలాంటి ఘటనలను అరికట్టేందుకు నిందితులను గుర్తించి చర్యలు తీసుకోవాలని, గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పునరుద్ధరించి మరిన్ని కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు పోలీసు అధికారులను కోరుతున్నారు.

## సహకార సంఘం చైర్మన్ ఎన్నికపై ఫిర్యాదు

**రాజపేట, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బొందుగుల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం చైర్మన్ ఎన్నిక నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని పలువురు డైరెక్టర్లు, పాడి రైతులు ఆరోపించారు. ఫోర్జరీ సంతకాలతో ఎన్నిక నిర్వహించారని, ప్రస్తుత డైరెక్టర్లకు సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా ఎన్నిక జరిపారని పేర్కొంటూ జిల్లా సహకార శాఖ అధికారికి, రాజపేట పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఎన్నికపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## జయశంకర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**వనపర్తి, ఆగస్టు 6 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వనపర్తి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ద్యారపోగు వెంకటేష్, చింతకుంట విశ్వం బాబు, మాదారి భోజరాజు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సిద్ధాంత బలం చిరస్మరణీయమని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేస్తామని తెలిపారు.

## అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే గండ్ర ఆగ్రహం



**మొగుళ్లపల్లి, ఆగస్టు 6 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మొగుళ్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వివిధ శాఖల అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తున్నారని విమర్శించారు. కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించి గ్రామాల అభివృద్ధికి అధికారులు, సర్పంచులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తదుపరి సర్వసభ్య సమావేశం నాటికి పెండింగ్ పనులు లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మానస మండల పరిషత్ అధికారి సురేందర్ తహసిల్దార్ సునీత సంపెల్లి నరసింగరావు ఎండి రఫీ ఆయా శాఖల ఏఏలు డి ఇ లు ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## కొమురవెల్లిలో జయశంకర్ జయంతి, గద్దర్ వర్ధంతి నిర్వహణ



**కొమురవెల్లి, ఆగస్టు 6 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి, ప్రజాకవి గద్దర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనకు జయశంకర్ చేసిన సేవలు, ఉద్యమానికి గద్దర్ అందించిన స్ఫూర్తి చిరస్మరణీయమని కొనియాడారు. మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**హైదరాబాద్/శేరిలింగంపల్లి, ఆగస్టు 6 (తెలంగాణ వాణి)**
: శేరిలింగంపల్లి డివిజన్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ సర్కిల్ వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ అభివృద్ధికి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్



రవీందర్ రావు, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కే రాంచందర్, వార్డు మెంబర్ శ్రీకళ, సాయన్న, గోవింద్ చారీ, పురం విష్ణువర్ధన్ రెడ్డి, గఫూర్, శ్రీకాంత్ దేవులపల్లి, సత్యనారాయణ, బస్వయ్య, వెంకట్ రాములు, నటరాజ్, రాజేందర్, సాంబయ్య, సుధాకర్, యూ సత్యనారాయణ, సయ్యద్ మీర్ అలీ,కుటుంబరావు, మహేందర్ సింగ్, ప్రభాకర్ యాదవ్, రఘువీర్, సమీర్, మహేష్,సాయి కిరణ్, ప్రదీప్ యాదవ్, దానయ్య, వెంకటయ్య, కే రవి, వినయ్, సాయి, మహిళలు కమారి, రాములమ్మ, ముంతాజ్ బేగం, గౌసియా,లక్ష్మి, సబియా, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి




**జగిత్యాల, ఆగస్టు 6 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ఆచరణలో కొనసాగించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చేతన్ నితిన్, ఐపీఎస్, డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, ఏఓ శశికళ, ఆర్ఐలు, సీఐలు, ఎస్ఐలు, మినిస్టీరియల్ సిబ్బంది, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకలు



**మెదక్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్డీఓ పీడీ శ్రీనివాసరావు తదితరులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జిగా శాలిని బాధ్యతల స్వీకరణ




**చౌటుప్పల్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
చౌటుప్పల్ కోర్టులో నూతన జూనియర్ సివిల్ జడ్జిగా శ్రీమతి శాలిని గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కోర్టు పరిపాలన, పెండింగ్ కేసుల పరిష్కారంపై అధికారులతో సమీక్ష నిర్వహించిన శాలిని, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నిష్పాక్షిక న్యాయ సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాడూరు పరమేష్, జనరల్ సెక్రటరీ పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు పిట్టల భిక్షమయ్య, జాయింట్ సెక్రటరీ మక్తాల నర్సింహా, ముత్యాల సత్తిరెడ్డి, రాధాకిషన్ రావు, కానుగుల వెంకటయ్య, బాల్యం చలపతి, ఊడుగు శ్రీనివాస్, ఎలామోని శ్రీనివాస్, రిక్కల సుధాకర్ రెడ్డి, రాపోలు వేణు, జక్కర్తి శేఖర్, ఖయ్యుమ్ పాషా, శ్రీశైలం, జ్యోతి, కిరణ్, భరత్, పాల పరమేష్, ఐతగొని శ్రీకాంత్, రాఘవేంద్ర, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి: ఎంపీడీవో

**కోరుట్ల రూరల్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
కోరుట్ల మండలం సర్పరాజ్‌పల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీవో వోదెల రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యత ప్రమాణాలతో ఇళ్ల నిర్మాణాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నత్తి రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ భండారి భూమేష్, గ్రామ కార్యదర్శి సరిత తదితరులు పాల్గొన్నారు.



## సీటీయూలో సీటు సాధించిన మొలంగూర్ విద్యార్థిని




**శంకరపట్నం, ఆగస్టు 6 (తెలంగాణ వాణి)**
: శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన రాణవేణి సంకీర్తన ఆంధ్రప్రదేశ్‌లోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం (సీటీయూ)లో ఉన్నత విద్యకు ప్రవేశం పొందింది. పేద కుటుంబానికి చెందిన సంకీర్తన ఈ ఘనత సాధించడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. తన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అడ్మిషన్ ప్రక్రియలో సహకరించిన జక్కని సంజయ్ కుమార్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ గ్రామీణ, పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. సీటీయూ వైస్ ఛాన్సలర్ కూడా విద్యార్థినిని అభినందించారు.

## శేరిలింగంపల్లిలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**హైదరాబాద్/శేరిలింగంపల్లి, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
శేరిలింగంపల్లి డివిజన్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ సర్కిల్ వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం గాంధీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ అభివృద్ధికి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కే రాంచందర్, వార్డు మెంబర్ శ్రీకళ, సాయన్న, గోవింద్ చారీ, పురం విష్ణువర్ధన్ రెడ్డి, గఫూర్, శ్రీకాంత్ దేవులపల్లి, సత్యనారాయణ, బస్వయ్య, వెంకట్ రాములు, నటరాజ్, రాజేందర్, సాంబయ్య,



సుధాకర్, యూ సత్యనారాయణ, సయ్యద్ మీర్ అలీ,కుటుంబరావు, మహేందర్ సింగ్, ప్రభాకర్ యాదవ్, రఘువీర్, సమీర్, మహేష్,సాయి కిరణ్, ప్రదీప్ యాదవ్, దానయ్య, వెంకటయ్య, కే రవి, వినయ్, సాయి, మహిళలు కమారి, రాములమ్మ, ముంతాజ్ బేగం, గౌసియా,లక్ష్మి, సబియా, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు

## ఉన్నత విద్య ప్రవేశ పరీక్షలో శ్రీహర్ష ప్రతిభ



**మంచిర్యాల,ఆగస్టు 06 (తెలంగాణ వాణి):**
తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఉన్నత విద్య ప్రవేశ పరీక్షలో శ్రీహర్ష కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. గణాంక శాస్త్రంలో గోదారి వైష్ణవి 25వ ర్యాంకు, పొట్ల హరిణి 57వ ర్యాంకు, జాడి సంధ్యారాణి 257వ ర్యాంకు, ఆహార శాస్త్రంలో సీహెచ్ రాణి 265వ ర్యాంకు, బి. అక్షిత 420వ ర్యాంకు సాధించారు. మరో ఎనిమిది మంది విద్యార్థులు వెయ్యిలోపు ర్యాంకులు పొందారు.విజేతలను కళాశాల చైర్మన్ పల్లె భూమేష్, డైరెక్టర్లు పోటు మనోహర్ రెడ్డి, తనుగుల శ్రావణ్, ప్రిన్సిపాల్ ఆరెల్లి అనిత, అధ్యాపక బృందం సత్కరించి అభినందించారు. విద్యార్థులకు అందిస్తున్న ప్రత్యేక శిక్షణ ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని వారు తెలిపారు.

## సేంద్రీయ వ్యవసాయానికి పెద్దపీట: కోదండరెడ్డి

**నిర్మల్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
రాష్ట్రంలో సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రభుత్వం విస్తృతంగా ప్రోత్సహిస్తోందని రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. నిర్మల్ కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతులు పంట మార్పిడి విధానాలు పాటించి సేంద్రీయ సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్, పండ్లు, కూరగాయల సాగును ప్రోత్సహిస్తున్నామని, ప్రస్తుతం 20 వేల ఎకరాల్లో ఉద్యానవన పంటలు సాగవుతున్నాయని తెలిపారు. భూ సర్వేలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాములు నాయక్, కె.వి.ఎన్. రెడ్డి, భవానీ రెడ్డి, రామ్‌గోపాల్ రెడ్డి,




సునీల్ కుమార్, గంగాధర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డి.ఎఫ్.ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాలనలో ఆవిష్కరణలతో నాణ్యత పెంచాలి: కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, ఆగస్టు : 06 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
దైనందిన విధుల్లో ఎదురయ్యే సవాళ్లకు సాంకేతిక పరిష్కారాలను అన్వేషిస్తూ, సృజనాత్మక ఆలోచనలతో పాలనలో నాణ్యతను పెంచాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం, తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో అధికారులకు ప్రత్యేక సామర్థ్య పెంపు వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ అధికారులు సాంకేతిక ఆవిష్కరణలపై అవగాహన పెంచుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించే సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా మార్చడానికి నూతన ఆలోచనలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ప్రతి శాఖలోనూ సమస్యల పరిష్కారానికి వినూత్న మార్గాలను అన్వేషించాలని, తద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని పేర్కొన్నారు.ఈ సందర్భంగా టిజిఐసి ప్రతినిధులు వేర్వేరు రంగాల్లో సాధించిన నూతన ఆవిష్కరణలు,




వినూత్న పనితీరు విధానాలను ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ వర్క్‌షాప్‌లో జడ్పీ సీఈఓ రవి, డిఆర్‌డిఓ రవీందర్, డిపిఓ రమేష్, టీ-హబ్ మేనేజర్ అంకిత, జిల్లా కోఆర్డినేటర్ నిఖిని వర్మ, ఈడిఎం రవి, టీ-వర్క్స్ అసోసియేట్ అరవింద్, జైకా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఝూన్సీ, అగ్‌హబ్ మేనేజర్ ముకేశ్, టీజీఐసీ కమ్యూనికేషన్స్ లీడ్ సాహిల్, గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్ లీడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకలు




**నిజామాబాద్ ఆగస్టు 06: (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిజామాబాద్ కమిషన రేటు కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఆదేశాల మేరకు కీ॥ శే॥ ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదనపు పోలీస్ కమిషనర్ ( అడ్మిన్ ) ఎన్. శుభం ప్రకాష్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమిషనర్ ( అడ్మిన్) మాట్లాడుతూ 1934 ఆగష్టు 6న వరంగల్ జిల్లా ఆత్మకూర్ మండలం అక్కంపేట గ్రామంలో జన్మించారని, 1952 సంవత్సరం ముల్కీ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. 1954లో రాష్ట్రాల పునర్విభజన కమీషన్ ముందు యువకుడైన జయశంకర్ ధాటిగా వాదించారు. కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ గా ఎదిగారు. సామాజిక తెలంగాణ అంటూ ముందుకొచ్చి ఉద్యమ ధోరణులపట్ల స్పందిస్తూ, భౌగోళిక తెలంగాణ ను సాధించుకొన్న తరువాతే, మిగతాకోణాలపై దృష్టిపెట్టాల్సి ఉంటుందని చెప్పేవారు. “తెలంగాణ నా కల అని పదేపదే చెప్పేవారు” అని తెలియజేశారు. ప్రతిఒక్కరు బంగారు తెలంగాణ కోసం శ్రమించాలని, భవిష్యత్ తరాలకోసం అనునిత్యం ప్రతి ఒక్కరు కష్టపడాలని, భావితరాల కోసం బంగారుబాట వేయాలని పోలీస్ శాఖ సిబ్బందికి అదనపు పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు.
ఈ జయంతి వేడుకలలో టాస్క్ ఫోర్స్ ఎ.సి.పి నరేందర్ , ఎ.ఆర్ ఎ.సి.పి శ్రీరాములు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , ఎ.ఓ ఆసియా బేగం , ఆఫీస్ సూపరింటెండెంటు శంకర్, రిజర్వు ఇన్స్పెక్టర్స్ (అడ్మిన్ ) ధరణి కుమార్ (ఎమ్టిఓ) శేఖర్ బాబు , (వెల్ఫేర్) సతీష్ , యాదగిరి , పోలీస్ కార్యాలయం సిబ్బంది సి.సి.ఆర్.బి సిబ్బంది, సి.ఎస్.బి సిబ్బంది , ఐ.టి కోర్ సిబ్బంది , పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది , సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది , భరోసా సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ జయశంకర్ జయంతికి ఘన నివాళి

**కోరుట్ల రూరల్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కోరుట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వోదెల రామకృష్ణ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ చేసిన సేవలను స్మరించుకుని, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ చీర్నేని రాజశేఖర్, కార్యాలయ పర్యవేక్షకులు కోట చక్రధర్ తో పాటు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్టీయూ టెట్ స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ



**జగిత్యాల, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
ఎస్టీయూ రూపొందించిన టెట్ స్టడీ మెటీరియల్‌ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, డీఈవో కే. రాము ఆవిష్కరించారు.
సందర్భంగా డీఈవో మాట్లాడుతూ, 2028 ఆగస్టు 31లోపు ఉపాధ్యాయులందరూ టెట్‌లో ఉత్తీర్ణత సాధించాల్సిన నేపథ్యంలో రూపొందించిన ఈ మెటీరియల్ ఉపయోగకరమన్నారు. జిల్లాలో టెట్‌లో ఉత్తీర్ణత సాధించాల్సిన 522 మంది ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు. జిల్లా ఉపాధ్యాయులందరూ టెట్‌లో విజయవంతం కావాలని కలెక్టర్, డీఈవో ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు బైరం హరికిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెపు శివరామకృష్ణ పాల్గొన్నారు.

## పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు



**నాగిరెడ్డిపేట మండలం ఆగస్టు 6:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో గురువారం రోజు ఇంటింటికి ఐదు మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు తమ ఇంటి వద్ద ఐదు మొక్కలను నాటి సంరక్షించుకోవాలని సూచించారు . చెట్లే మనకు ప్రాణాధారం. కాబట్టి జీవుల మనుగడకు చెట్టు అవసరం కాబట్టి ప్రతి ఒక్కరు శ్రద్ధతో మొక్కలను నాటి సంరక్షించాలని సూచించారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్ , మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## రాజా రమేష్‌పై విమర్శలు మానుకోవాలి: బడికెల శ్రవణ్



**రామకృష్ణాపూర్, ఆగస్టు 06 (తెలంగాణ వాణి):**
డాక్టర్ రాజా రమేష్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్వీ మాజీ జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్ యువనేత బడికెల శ్రవణ్ డిమాండ్ చేశారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజా సేవ కోసం వైద్య వృత్తికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో ముందుకు సాగుతున్న డాక్టర్ రాజా రమేష్‌ను విమర్శించడం తగదన్నారు. ప్రజల కోసం సేవ చేస్తున్న నాయకులపై ఆధారరహిత ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు.దళిత నాయకుడిగా చెప్పుకుంటూ మరో దళిత నాయకుడిని లక్ష్యంగా చేసుకుని మాట్లాడడం సరికాదని, ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నప్పటికీ వ్యక్తిగత దూషణలు, అవమానకర వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. డాక్టర్ రాజా రమేష్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై కూడా అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు.ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన ఇంచార్జి కలెక్టర్ భవేష్ మిశ్రా

**స్వాగతం పలికిన అదనపు కలెక్టర్, అధికారులు**





**నిజామాబాద్, ఆగస్టు 06 : (తెలంగాణ వాణి ప్రతినిధి)**

నిజామాబాద్ జిల్లా ఇంచార్జి కలెక్టర్ గా భవేష్ మిశ్రా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఉదయం 10.45 గంటల సమయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న ఇంచార్జి కలెక్టర్ ను అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత తదితరులు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ ను వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం అధికారులతో సమావేశమై వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్‌కు ఘన నివాళి

**భైంసాలో ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు**



**నిర్మల్ - భైంసా: ఆగస్టు 06 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతి వేడుకలను నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని భైంసా జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీలో ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్‌రావు పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భోస్లే మోహన్‌రావు పటేల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దేశవ్యాప్తంగా వినిపించి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సిద్ధాంత బలం అందించిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆయన చేసిన కృషి,త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుభాష్ జాదవ్,కాసారోళ్ల రామకృష్ణ,ప్రజా ట్రస్ట్ సభ్యులు, లైబ్రరీ అభ్యర్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత మహిళా కార్మికల జీవితాల్లో వెలుగులు నింపాలి : బీజేపీ ఎంపీ అరుణ

చేనేత మహిళా కార్మికల జీవితాల్లో వెలుగులు నింపడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని బీజేపీ ఎంపీ డీకే.అరుణ పేర్కొన్నారు. టెక్స్‌టైల్, హ్యాండ్లూమ్ (చేనేత, జౌళి) రంగాలలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై గురువారం న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ యనెక్స్ బిల్డింగ్ లో పార్లమెంటరీ కమిటీ ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో చేనేత, జౌళి రంగాల మహిళల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. చేనేత, జౌళి పరిశ్రమల్లో రాత్రింబవళ్లు శ్రమిస్తున్న మహిళా కార్మికులు, నేత కార్మికులు ఎదుర్కొంటున్న సవాళ్లను నేరుగా తెలుసుకోవడం. ఈ రంగంలోని నిపుణులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరై మహిళల ఆర్థిక, ఆరోగ్య, సామాజిక ఇబ్బందులను కమిటీ దృష్టికి తెచ్చారు. చేనేత మగ్గాలపై గంటల తరబడి కూర్చోవడం వల్ల మహిళలు తీవ్రమైన వెన్నునొప్పి, కంటి సమస్యలతో బాధపడుతున్నారని, వీరికి ప్రత్యేక వైద్య సదుపాయాలు అందించాలని ఎంపీ డీకే అరుణ కోరారు. దళారీల వ్యవస్థను అరికట్టి, మహిళా చేనేత కార్మికులకు నేరుగా మార్కెటింగ్ సదుపాయాలు, ముడిసరుకుపై రాయితీలు అందించాలని, శ్రమను తగ్గించేలా ఆధునిక మగ్గాలు, పరికరాలపై మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని గద్వాల, నారాయణపేట, పోచంపల్లి వంటి ప్రాంతాల్లో చేనేత రంగంపై వేలాది మంది మహిళలు ఆధారపడి ఉన్నారని, కేంద్ర, రాష్ట్ర పథకాలు వీరికి మరింత వేగంగా అందేలా చూడాలని అన్నారు. మహిళా కార్మికుల సంక్షేమం కోసమే కేంద్ర ప్రభుత్వం ఈ కమిటీ ద్వారా వారి సమస్యలను అధ్యయనం చేస్తోందని అన్నారు. మహిళా నేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# ఎట్టకేలకు దిగివచ్చిన మెటా

- ప్రధాని మోడీకి జుకర్ బర్గ్ క్షమాపణలు
- కంటెంట్‌ల బూస్ట్‌కు డబ్బులు తీసుకున్నట్లు అంగీకారం





**న్యూఢిల్లీ, ఆగస్ట్ 6** ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సంబంధించిన వీడియో తొలగింపుపై మెటా దిగొచ్చింది. ఈ మేరకు మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్.. ప్రధాని మోదీకి బహిరంగ క్షమాపణలు చెప్పారు. సీఎస్ఏఎమ్, డీప్‌ఫేక్ కంటెంట్ వ్యాప్తిపై విచారం వ్యక్తం చేసిన మెటా.. కొన్ని రకాల కంటెంట్‌ను బూస్ట్ చేయడానికి భారీగా డబ్బులు తీసుకున్నట్టు అంగీకరించింది. అంతే కాకుండా తమ ప్లాట్‌ఫామ్ నిర్వహణలో జరిగిన పొరపాట్లను కూడా అంగీకరించింది. ప్రధాని మోదీకి సంబంధించిన జులై 23 నాటి వీడియోను తొలగించడానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని మెటాను పార్లమెంటరీ కమిటీ బుధవారం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవడం సహా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మూడు రోజుల అల్టిమేటం జారీ చేసింది. ఈ మేరకు దిగొచ్చిన మెటా.. మోదీకి క్షమాపణలు చెప్పింది. ప్రధాని నరేంద్ర మోదీ ఫేస్‌బుక్ పోస్టు తాత్కాలికంగా తొలగించిన వ్యవహారం మెటాకు తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెట్టింది. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం సమన్లు జారీ చేయడంతో మెటా గ్లోబల్ బృందం బుధవారం కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ ఉన్నతాధికారులతో సమావేశమైంది. దాదాపు 45 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. మెటా గ్లోబల్ వ్యవహారాల అధికారి జోయెల్ కాప్లన్ నేతృత్వంలోని బృందం ఐటీ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్‌తో సమావేశమైంది. అలాగే కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కూడా మెటా బృందం కలిసింది. జూలై 23న ప్రధాని నరేంద్ర మోదీ యువతను ఉద్దేశించి పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పిన వీడియోను ఫేస్‌బుక్ కొంతసేపు పరిమితం చేసింది. అనంతరం అది సాంకేతిక లోపం వల్ల జరిగిందని మెటా వివరణ ఇచ్చి పోస్టును పునరుద్ధరించింది. అయితే ఈ వివరణను కేంద్ర ప్రభుత్వం సరిపోదని స్పష్టం చేసింది. సమావేశంలో ప్రధాని పోస్టు వ్యవహారంతో పాటు ఇన్‌స్టాగ్రామ్‌లో పిల్లలపై లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన కంటెంట్, ప్రకటనలు, కృత్రిమ మేధతో రూపొందించిన తప్పుడు సమాచార నియంత్రణ వంటి అంశాలపై కూడా కేంద్రం ప్రశ్నలు సంధించింది. ప్రముఖ వ్యక్తుల ధృవీకరించిన ఖాతాల్లోని పోస్టులను తొలగించే ముందు మరింత భద్రతా వ్యవస్థ ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. మెటా అల్గోరిథమ్ ఎలా పనిచేస్తోంది? పోస్టులు ఏ ప్రాతిపదికన తొలగించబడుతున్నాయి? భారత చట్టాలకు అనుగుణంగా వ్యవస్థ ఎలా పనిచేస్తుంది? వంటి అంశాలపై కూడా ప్రభుత్వం వివరణ కోరింది. దేశ భద్రత, ప్రజా శాంతి వంటి అంశాలకు సంబంధించిన విషయాల్లో సోషల్ మీడియా వేదికలు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, ప్రధాని మోదీ వీడియో తొలగింపును తీవ్రంగా పరిగణించిన పార్లమెంటరీ స్థాయి సంఘం మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. నిర్దేశిత గడువులో స్పందించకపోతే భారతదేశంలో మెటాకు లభిస్తున్న 'సేఫ్ హార్బర్' రక్షణను పునఃపరిశీలించే అవకాశం ఉందని హెచ్చరించింది. సోషల్ మీడియా సంస్థలు భారత చట్టాలను పూర్తిగా పాటించాల్సిందేనని కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. ఇప్పటికే అమల్లో ఉన్న నిబంధనలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా మెటా తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రం ఆదేశించినట్లు సమాచారం.

# హర్మూజ్ తెరవకుంటే అంతే సంగతులు

**మరోమారు ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరిక**



**వాషింగ్టన్, ఆగస్ట్ 6** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని సాధ్యమైనంత త్వరగా తెరవాలని, లేదంటే తీవ్రమైన దాడులు ఎదు-ర్కోవాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్‌తో తమ చర్చలు సానుకూలంగా సాగుతున్నా.. వాటిని ఆ దేశం బహిరంగంగా ఖండించడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఈసారి చర్చల నుంచి వెనక్కి తగ్గితే పరిణామాలు అత్యంత తీవ్రంగా ఉంటాయని టెహ్రాన్‌ను హెచ్చరించారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అతిపెద్ద దాడికి అమెరికా సిద్ధమవుతున్న సమయంలో ఇరాన్ తమను సంప్రదించి చర్చలకు రావాలని కోరిందని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై మరో 48 గంటల్లో స్పష్టత వస్తుందని తెలిపారు. టెహ్రాన్ అణ్వాయుధాలు కలిగి ఉండేందుకు అమెరికా ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోదని అధ్యక్షుడు పునరుద్ఘాటించారు. హర్మూజ్ జలసంధిలో నౌకల స్వేచ్ఛాయుత రాకపోకలకు సంబంధించి ఇరాన్, ఒమన్‌తో కలిసి తాము చర్చలు జరుపుతున్నామని అగ్రరాజ్యం వెల్లడించింది. దీనిపై ఒకట్రెండు రోజుల్లో ఒప్పందం కుదిరే అవకాశం ఉందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ తెలిపారు. అయితే ఈ ప్రకటనను ఇరాన్ ఖండించింది. ఒమన్‌తో తాము జరుపుతున్న చర్చల్లో అమెరికా భాగస్వామ్యం ఏమాత్రం లేదని తెలిపింది. తమ సార్వభౌమాధికారాన్ని, భద్రతా ప్రయోజనాలను కాపాడే కొత్త సముద్ర రవాణా విధానాన్ని ఏర్పాటు చేయడంపైనే ఈ చర్చలు సాగుతున్నాయని పేర్కొంది. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ తాజా హెచ్చరికలు చేయడం చర్చనీయాంశంగా మారింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఏ మలుపు తిరుగుతాయన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

# జార్ఖండ్ నిరుద్యోగులకు సీజేపీ మద్దతు

**అవసరమైతే రాంచీకి వెళ్లి ఆందోళనలో పాల్గొంటాం**

**రాజకీయ పార్టీగా మారే ఆలోచన లేదన్న అభిజిత్ దీప్కే**



**ముంబై, ఆగస్టు 6** జార్ఖండ్‌లో ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ఆందోళన చేస్తున్న నిరుద్యోగ అభ్యర్థులకు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) మద్దతు ప్రకటించింది. అవసరమైతే రాంచీకి వెళ్లి విద్యార్థుల ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొంటామని సీజేపీ చీఫ్ అభిజిత్ దీప్కే వెల్లడించారు. మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్‌లో బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన, జూలై 29 నుంచి రాంచీలో కొనసాగుతున్న నిరవధిక నిరసనకు తమ పూర్తి సంఘీభావం ఉంటుందని తెలిపారు. జార్ఖండ్ నిరుద్యోగుల న్యాయ-మైన డిమాండ్లకు అండగా నిలుస్తామని, అవసరమైతే ఉద్యమంలో నేరుగా పాల్గొంటామని స్పష్టం చేశారు. సీజేపీ ప్రస్తుతం రాజకీయ పార్టీగా కాకుండా దేశవ్యాప్తంగా ప్రజా సమస్యలపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రెజర్ గ్రూప్‌గా పనిచేస్తోందని అభిజిత్ దీప్కే చెప్పారు. న్యాయవ్యవస్థ, రాజకీయ వ్యవస్థ, మీడియా, ఎన్నికల సంఘం వంటి ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజల విశ్వాసం తగ్గుతోందని, వాటిలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో పాటు ఇతర ప్రభుత్వ నియామక పరీక్షల్లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తులతో స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని నిరుద్యోగ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్‌కు సీజేపీ మద్దతు ప్రకటించడంతో ఉద్యమానికి మరింత ఊతం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# 15 ఏళ్ల బాలికతో బలవంతంగా క్షమాపణలు

**నిరసనకారుల ఇళ్లపైకి గూండాలను పంపారు**

**మీడియా సమావేశంలో రాహుల్ ఆరోపణలు**



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 6** నీట్ పేపర్ లీక్ వివాదంపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద యువత నిరసనలు తెలిపారు. అయితే, విద్యార్థుల్ని బలప్రయోగం, బెదిరింపులతో కేంద్రం అణచివేసిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులతో కలిసి ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. విద్యార్థుల ఇళ్లకు గుండాలను పంపించారని, 15 ఏళ్ల బాలికతో బలవంతంగా క్షమాపణలు చెప్పించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. నిరసనకారులు రాజ్యాంగ పరిరక్షకులని, కుప్పకూలుతున్న పనికిరాని విద్యా వ్యవస్థను ప్రశ్నిచడంలో ఎలాంటి తప్పు లేదని అన్నారు. నిరసనల్లో పాల్గొన్న వారి ఇళ్లకు గుండాలను పంపించారని, ఆ తర్వాత 15 ఏళ్ల బాలికతో బలవంతంగా క్షమాపణలు చెప్పించి, ఆ క్షమాపణలు అంగీకరించారని, ఇది పూర్తిగా అర్థరహితం, దీనిని తాము అంగీకరించమని రాహుల్ గాంధీ అన్నారు. విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేశారని, వారిని వేధించారని ఆరోపించారు. దేశంలో పారదర్శకంగా పనిచేసే విద్యా వ్యవస్థ అవసరమని అన్నారు. విద్యార్థులు ఎలాంటి హింసకు పాల్పడలేదని, వారిపై లాఠీచార్జ్ చేయడం, వేధించడం సరికాదని అన్నారు. తమ భవిష్యత్తు కోసం పోరాడుతున్న విద్యార్థులపై గర్వంగా ఉందని పేర్కొన్నారు.

# జమ్మూకశ్మీర్, లద్దాఖ్ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

**వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి**

**డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ నివాళి**



**న్యూఢిల్లీ, ఆగస్టు 6** జమ్మూకశ్మీర్, లద్దాఖ్ సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా ఎక్స్ వేదికగా ఆయనకు నివాళులర్పించిన ప్రధాని మోదీ, ఆర్టికల్ 370, 35(ఏ) రద్దుతో జమ్మూకశ్మీర్, లద్దాఖ్ అభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. విద్య, వైద్యం, క్రీడలు, పారిశ్రామిక రంగాల్లో కొత్త అవకాశాలు సృష్టిస్తున్నామని వెల్లడించారు. మహిళలు, అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యత, జాతీయ సమగ్రత కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని ప్రధాని మోదీ కొనియాడారు. ఆయన ఆశయాల స్ఫూర్తితో దేశాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

## అనధికారిక లీగ్‌లో ఆడిన పాక్ మాజీ క్రికెటర్లకు షాక్

# రెండేళ్ల నిషేధానికి పీసీబీ సిద్ధం



■ ఐసీసీ గుర్తింపు లేని టోర్నీలో పాల్గొనడంపై క్రమశిక్షణ చర్యలు

**లాహోర్, ఆగస్టు 6** పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) నిబంధనలను ఉల్లంఘించి అనధికారిక క్రికెట్ లీగ్‌లో పాల్గొన్న పలువురు మాజీ ఆటగాళ్లపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది. ఐసీసీ లేదా జాంబియా క్రికెట్ యూనియన్ గుర్తింపు లేని టోర్నీలో ఆడినందుకు మాజీ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ ఇర్ఫాన్‌తో పాటు పలువురు మాజీ క్రికెటర్లపై రెండేళ్ల నిషేధం విధించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. జాంబియా రాజధాని లుసాకాలో ఇటీవల నిర్వహించిన 'ఏషియన్ లెజెండ్స్ లీగ్'కు ఐసీసీ గుర్తింపు లేదని, జాంబియా క్రికెట్ యూనియన్ కూడా ఈ టోర్నీకి మద్దతు ఇవ్వలేదని పీసీబీ పేర్కొంది. బోర్డు నుంచి ముందస్తు అనుమతి (నో అబ్జెక్షన్ సర్టిఫికెట్) తీసుకోకుండా ఈ లీగ్‌లో పాల్గొనడం నిబంధనల ఉల్లంఘనేనని స్పష్టం చేసింది. ఈ నిషేధం అమల్లోకి వస్తే సంబంధిత ఆటగాళు రెండేళ్లపాటు ఎలాంటి క్రికెట్ కార్యకలాపాల్లోనూ పాల్గొనలేరు. ఆటగాళ్లుగా మాత్రమే కాకుండా పీసీబీ లేదా పాకిస్తాన్ సూపర్ లీగ్ పరిధిలోని జట్లకు కోచ్, మెంటార్ లేదా సలహాదారులుగా కూడా వ్యవహరించలేని పరిస్థితి ఏర్పడుతుంది. క్రికెట్ సమగ్రతను కాపాడడం, ఐసీసీ నిబంధనలను అమలు చేయడం లక్ష్యంగానే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు పీసీబీ తెలిపింది. టోర్నీలో 'పాకిస్తాన్ పాంథర్స్'తో పాటు మొత్తం ఆరు జట్లు పాల్గొన్నాయి. లీగ్ కోసం మహమ్మద్ హఫీజ్, సోహైల్ తన్వీర్, ఉమర్ అక్మల్ లుసాకా చేరుకున్నప్పటికీ, టోర్నీకి ఐసీసీ ఆమోదం లేదని తెలుసుకున్న తర్వాత చివరి నిమిషంలో వైదొలిగారు. అయితే మహమ్మద్ ఇర్ఫాన్, ఇమ్రాన్ నజీర్, తౌఫీక్ ఉమర్, రాహత్ అలీ, యాసిర్ షా, జాహిద్ మహమూద్, హసన్ రజా, ఇబ్రార్ హుస్సేన్ తదితరులు జూలై 31న జరిగిన మ్యాచ్‌లో పాల్గొన్నారు. ఈ టోర్నీలో భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌కు చెందిన జట్లు కూడా బరిలోకి దిగినప్పటికీ, ఇప్పటివరకు తమ ఆటగాళ్లపై బహిరంగంగా క్రమశిక్షణ చర్యలు ప్రకటించిన ఏకైక బోర్డుగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నిలిచింది.



## కావ్య మారన్ జట్టులోకి

# మిచెల్ మార్ష్

### ఎస్ఏ20 ఛాంపియన్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌తో ఒప్పందం

### రిషాద్ హుస్సేన్‌కూ చోటు.. మరో టైటిల్‌పై గురి

**కేప్‌టౌన్, ఆగస్టు 6** దక్షిణాఫ్రికా టీ20 లీగ్ (ఎస్ఏ20) ప్రస్తుత ఛాంపియన్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ మరో కీలక ఆటగాడిని జట్టులోకి తీసుకుంది. సన్ గ్రూప్ సహ యజమాని కావ్య మారన్ ఆధ్వర్యంలోని ఈ ఫ్రాంచైజీ ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో రానున్న సీజన్‌లో జట్టు మరింత బలపడింది. మార్ష్‌కు ఎస్ఏ20లో ఆడటం ఇదే తొలిసారి కావడం విశేషం. ఇటీవల ముగిసిన ఐపీఎల్--2026లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున మిచెల్ మార్ష్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. 13 మ్యాచ్‌ల్లో 563 పరుగులు సాధించి జట్టులో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. అతని దూకుడైన బ్యాటింగ్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌ను ఆకట్టుకోవడంతో అతడిని జట్టులోకి తీసుకుంది. మార్ష్ చేరికతో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ బ్యాటింగ్ విభాగం మరింత పటిష్టమైంది. ఇప్పటికే జట్టులో క్వింటన్ డి కాక్, ట్రిస్టన్ స్టబ్స్, మార్కో జాన్సెన్, అన్రిచ్ నార్జే, ఆడమ్ మిల్నే వంటి స్టార్ ఆటగాళ్లు ఉండగా, ఇప్పుడు మార్ష్ రావడంతో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమతూకం మరింత పెరిగింది. మిచెల్ మార్ష్‌తో పాటు బంగ్లాదేశ్ లెగ్ స్పిన్నర్ రిషాద్ హుస్సేన్‌ను కూడా ఫ్రాంచైజీ జట్టులోకి చేర్చుకుంది. 2024 టీ20 ప్రపంచకప్‌లో 14 వికెట్లు తీసి ఆకట్టుకున్న రిషాద్, ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్ ఏఎం ఘజన్‌ఫర్ స్థానాన్ని భర్తీ చేయనున్నాడు. ఎస్ఏ20 చరిత్రలో అత్యంత విజయవంతమైన జట్టుగా సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ నిలిచింది. ఇప్పటివరకు జరిగిన నాలుగు సీజన్లలో మూడు టైటిళ్లు గెలిచి తన ఆధిపత్యాన్ని చాటుకున్న ఈ జట్టు, మరోసారి ట్రోఫీపై కన్నేసింది. ఎస్ఏ20 కొత్త సీజన్ వచ్చే ఏడాది జనవరి 17 నుంచి ప్రారంభం కానుండగా, అక్టోబర్ 7న మినీ వేలం నిర్వహించనున్నారు. ఇప్పటికే ట్రిస్టన్ స్టబ్స్‌ను కెప్టెన్‌గా కొనసాగించిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టులో వేలం ద్వారా భర్తీ చేయాల్సిన స్థానాలు కేవలం రెండే మిగిలి ఉండటంతో మరోసారి టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది.

# బీసీసీఐ సమీక్షా సమావేశం వాయిదా

### కార్యదర్శి అస్వస్థతతో ఫ్యూచర్ ప్లాన్ ఆలస్యం

### త్వరలో గంభీర్‌తో కీలక భేటీ.. జట్టు ప్రదర్శనపై సమీక్ష

**ముంబై, ఆగస్టు 6** ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల్లో భారత జట్టు వరుస పరాజయాలపై నిర్వహించాల్సిన బీసీసీఐ సమీక్షా సమావేశం వాయిదా పడింది. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా అస్వస్థతకు గురికావడంతో ఈ సమావేశం ఆలస్యమైనట్లు సమాచారం. త్వరలోనే ఈ భేటీ నిర్వహించనుండగా, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ వర్చువల్ విధానంలో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఐర్లాండ్‌తో టీ20 సిరీస్‌ను క్లీన్‌స్వీప్‌గా కోల్పోయిన టీమిండియా, అనంతరం ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లోనూ 3--2తో ఓటమి చవిచూసింది. ఆ తర్వాత జరిగిన వన్డే సిరీస్‌లో కూడా పరాజయం ఎదురవడంతో జట్టు ప్రదర్శనపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆటలోని లోపాలను విశ్లేషించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించేందుకు బీసీసీఐ సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇంగ్లాండ్ పర్యటన జూలై 19తో ముగిసినప్పటికీ, ప్రస్తుతం భారత జట్టు శ్రీలంకతో ఆగస్టు 15 నుంచి ప్రారంభమయ్యే రెండు టెస్టుల సిరీస్ కోసం సిద్ధమవుతోంది. అయినప్పటికీ ఇప్పటివరకు సమీక్షా సమావేశం జరగకపోవడం చర్చనీయాంశమైంది. టీ20 ప్రపంచకప్ విజేత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్థానంలో శ్రేయాస్ అయ్యర్‌కు బాధ్యతలు అప్పగించిన తర్వాత భారత్ వరుస సిరీస్‌లు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా ఇంగ్లాండ్‌తో మూడో టీ20లో 202 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కేవలం 76 పరుగులకే ఆలౌటై 125 పరుగుల భారీ తేడాతో ఓడిపోవడం, నాలుగో మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో పరాజయం పాలవడం తీవ్ర నిరాశకు గురిచేసింది. ఇక అంతకుముందు ఐర్లాండ్‌తో 2--0 తేడాతో సిరీస్ కోల్పోవడం భారత క్రికెట్ చరిత్రలోనే అతిపెద్ద షాకుల్లో ఒకటిగా నిలిచింది. అయితే ఈ పరాజయాలపై స్పందించిన బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా, ఇది తాత్కాలిక ప్రతికూల దశ మాత్రమేనని, అంతర్జాతీయ క్రికెట్‌లో ఇలాంటి హెచ్చుతగ్గులు సహజమని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న సమీక్షా సమావేశంలో జట్టు ప్రదర్శన, భవిష్యత్తు ప్రణాళికలు, ఎంపికల విధానం, జట్టు బలోపేతంపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముందని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి.





# ఫుట్‌బాల్ మ్యాచ్‌లో పిడుగు బీభత్సం

### మైదానంలోనే 24 ఏళ్ల ఆటగాడు మృతి

### మరో 12 మంది క్రీడాకారులకు గాయాలు

**బ్యాంకాక్, ఆగస్టు 6** థాయిలాండ్‌లో ఫుట్‌బాల్ మ్యాచ్ జరుగుతున్న సమయంలో మైదానంలో పిడుగు పడటంతో విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 24 ఏళ్ల యువ ఫుట్‌బాలర్ సొఫ్వాన్ అవాయే మృతి చెందగా, మరో 12 మంది ఆటగాళ్లు గాయపడ్డారు. ఈ సంఘటన థాయిలాండ్‌లోని సుంగై గోలోక్‌లోని శాంతిపాప్ స్టేడియంలో నిర్వహిస్తున్న 'గోలోక్ ఎఫ్ఏ కప్' టోర్నీలో చోటుచేసుకుంది. సామ్ కోల్ట్స్, అబు ఎక్స్ నాంగ్ సిరిన్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుండగా ఒక్కసారిగా భారీ శబ్దంతో పిడుగు మైదానంపై పడింది. దీంతో సామ్ కోల్ట్స్ జట్టుకు చెందిన వింగర్ సొఫ్వాన్ అవాయే తీవ్రంగా గాయపడి మైదానంలోనే కుప్పకూలాడు. వెంటనే సహచర ఆటగాళ్లు అతనికి సీపీఆర్ అందిస్తూ ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించారు. అనంతరం అత్యవసర వైద్య సిబ్బంది ఆసుపత్రికి తరలించినప్పటికీ చికిత్స ఫలించక అతడు మృతి చెందినట్లు పోలీసులు ధృవీకరించారు. ఈ ప్రమాదంలో గాయపడిన 12 మంది ఆటగాళ్లలో ఒక మలేషియా ఫుట్‌బాలర్ కూడా ఉన్నట్లు స్థానిక పోలీస్ చీఫ్ థున్ సిరిఖుంట్ తెలిపారు. గాయపడిన వారంతా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. మరణించిన సొఫ్వాన్ అవాయే ఇటీవలే థాయ్ థర్డ్ డివిజన్ క్లబ్ 'యాలా ఎఫ్‌సీ'తో ఒప్పందం కుదుర్చుకున్నాడు. అతని ఆకస్మిక మృతిపై యాలా ఎఫ్‌సీ యాజమాన్యం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపింది. థాయిలాండ్‌లో పిడుగుపాటు ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. అక్కడి డిసీజ్ కంట్రోల్ డిపార్ట్‌మెంట్ గణాంకాల ప్రకారం 2020 నుంచి 2024 మధ్య దేశవ్యాప్తంగా 283 మంది పిడుగుపాటుకు గురయ్యారు. వారిలో అధిక సంఖ్యలో బాధితులు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు.



# విజేతలకు ఢిల్లీలో ఘన స్వాగతం

### కామన్వెల్త్ పతక విజేతలకు అభిమానుల ఘన సన్మానం

### జూడో స్వర్ణ విజేత అస్మితకు ప్రత్యేక ఆదరణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 6** కామన్వెల్త్ గేమ్స్-2026లో భారతదేశానికి పతకాల పంట పండించి స్వదేశానికి చేరుకున్న క్రీడాకారులకు ఢిల్లీలో ఘన స్వాగతం లభించింది. మంగళవారం ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న భారత బృందాన్ని వందలాది మంది అభిమానులు హర్షధ్వానాలతో ఆహ్వానించారు. ఏడు స్వర్ణ పతకాలు సాధించిన భారత బాక్సింగ్ జట్టుతో పాటు జూడోలో దేశానికి చారిత్రాత్మక స్వర్ణ పతకం అందించిన అస్మితకు అభిమానులు ప్రత్యేకంగా సన్మానం చేశారు. పూలమాలలతో పాటు రూ.50 నోట్లతో తయారుచేసిన దండలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన అస్మిత తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. జూడోలో భారత్‌కు స్వర్ణ పతకం సాధించాలనేది తన చిరకాల కల అని, గ్లాస్గోకు బయలుదేరినప్పటి నుంచే స్వర్ణంతోనే స్వదేశానికి తిరిగి రావాలని లక్ష్యంగా పెట్టుకున్నానని తెలిపింది. ఆ లక్ష్యాన్ని సాధించడం జీవితంలో మరపురాని ఘట్టమని పేర్కొంది. భారత క్రీడాకారుల విజయాలతో దేశవ్యాప్తంగా ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. విమానాశ్రయంలో అభిమానులు, కుటుంబ సభ్యులు, క్రీడా సంఘాల ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలుకుతూ విజేతలను అభినందించారు.

# ధుల్ ధాటికి సెంట్రల్ ఢిల్లీ కింగ్స్ ఘన విజయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 6** ఢిల్లీ ప్రీమియర్ లీగ్-2026లో సెంట్రల్ ఢిల్లీ కింగ్స్ ఓపెనర్ యష్ ధుల్ అద్భుత శతకంతో జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. అరుణ్ జైట్లీ స్టేడియంలో పురానీ ఢిల్లీ-6తో జరిగిన మ్యాచ్‌లో 23 ఏళ్ల ధుల్ కేవలం 47 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్సర్లతో అజేయంగా 100 పరుగులు సాధించాడు. డీపీఎల్‌లో అతనికి ఇది రెండో సెంచరీ. ఈ అద్భుత ఇన్నింగ్స్‌కు గాను 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. వర్షం కారణంగా 15 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పురానీ ఢిల్లీ-6 జట్టు 7 వికెట్ల నష్టానికి 140 పరుగులు చేసింది. సెంట్రల్ ఢిల్లీ కింగ్స్ బౌలర్ మనీ గ్రేవాల్ మూడు వికెట్లు తీసి ప్రత్యర్థి టాప్ ఆర్డర్‌ను కుదేలు చేశాడు. ఒక దశలో 55 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన పురానీ ఢిల్లీని రోహన్ రాఠీ (46), అశ్విని చిల్లా (38) ఆరో వికెట్‌కు 85 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకున్నారు. 141 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సెంట్రల్ ఢిల్లీ కింగ్స్ 13.2 ఓవర్లలోనే ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. యష్ ధుల్ దూకుడైన బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను ఏకపక్షంగా మార్చేశాడు. నాలుగో ఓవర్‌లో 23 పరుగులు, ఐదో ఓవర్‌లో మరో 23 పరుగులు రాబట్టి ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 22 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసిన ధుల్, అనంతరం అదే జోరు కొనసాగించి శతకాన్ని అందుకున్నాడు. సిద్ధార్థ్ అవుటైన తర్వాత యుగళ్ సైనితో కలిసి రెండో వికెట్‌కు అజేయంగా 81 పరుగులు జోడించాడు. చివరకు దిగ్వేష్ రాఠీ బౌలింగ్‌లో సింగిల్ తీసి



శతకంతో పాటు జట్టు విజయాన్ని కూడా ఖాయం చేశాడు. ఈ విజయంతో సెంట్రల్ ఢిల్లీ కింగ్స్ వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ గెలిచి పూర్తి ఆధిపత్యంతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది.

# వరుణ్ తేజ్ ఈసారి హిట్ కొట్టాల్సిందే



మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వరుణ్ తేజ్ హీరోగా, రితికా నాయక్‌తో కలిసి నటిస్తున్న చిత్రం కొరియన్ కనకరాజు. ఈ సినిమా వరుణ్ తేజ్ కెరీర్‌లో ఈసారి కొరియన్ కనకరాజు సినిమా అత్యంత కీలకంగా మారింది. వరుసగా వచ్చిన ఫ్లాపుల కారణంగా అతడి మార్కెట్ బాగా పడిపోయింది. మట్కా, ఆపరేషన్ వాలంటైన్, గాండీవధారి అర్జున వంటి సినిమాలు ఒక్కదాన్ని మించి ఇంకోటి ఫ్లాప్ కావడంతో వరుణ్ మార్కెట్ దెబ్బతింది. ఈ విషయాన్ని వరుణ్ తేజ్ స్వయంగా అంగీకరించాడు. అవన్నీ తనకు అనుభవాలుగా మిగిలాయని చెప్పాడు. ఇప్పుడు మాత్రం పరిస్థితులు కొంతవరకు అనుకూలంగా ఉన్నాయి. కొరియన్ కనకరాజు టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. దాంతో పాటు యూనిట్ చేసిన ప్రచారం ప్రేక్షకులకు విస్తృతంగా చేరింది. విడుదలకు ముందే సినిమాకు బజ్ రావడం కొంత వరకు వరుణ్ తేజ్‌కు అదృష్టమనే చెప్పాలి. ఈ సినిమా దర్శకుడికి కూడా ఇటీవల కాలంలో చెప్పుకోదగ్గ ట్రాక్ రికార్డు లేకపోవడంతో ఈ సినిమా విజయం అతనికి అత్యవసరం. ఇక ఈ చిత్ర హీరోయిన్ రితికా నాయక్ ఇప్పటికే హిట్‌ల మీద ఉన్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రధానంగా హీరో-దర్శకుడి భవిష్యత్తును నిర్ణయించనుంది. వరుణ్ తేజ్‌కు ఈసారి హిట్ తప్పనిసరి. బజ్, ప్రచారం, అంచనాలు అన్నీ కలిసొచ్చాయి. ఇప్పుడు ప్రేక్షకుల తీర్పే కీలకం. ఈ చిత్రం ఆగస్ట్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. కొరియా బ్యాక్ డ్రాప్‌లో హారర్ యాక్షన్ కామెడీగా ఈ సినిమా తెరకెక్కుతుంది. వరుణ్ ఇందులో రెండు డిఫరెంట్ పాత్రల్లో నటించాడు.

## నాన్‌స్టాప్ షెడ్యూల్‌లో ‘ఫౌజీ’



అగ్ర కథానాయకుడు ప్రభాస్ ప్రస్తుతం ‘స్పిరిట్’ ‘ఫౌజీ’ చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఇటీవలే ఇటలీ విహారయాత్ర నుంచి తిరిగొచ్చిన ఆయన హైదరాబాద్‌లో జరుగుతున్న ‘ఫౌజీ’ షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. డిసెంబర్ 3న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో త్వరితగతిన ఈ సినిమా షూట్‌ను పూర్తి చేయాలనే ఆలోచనలో ప్రభాస్ ఉన్నారట. అందుకోసం ఆగస్ట్ నెల మొత్తాన్ని ఈ సినిమాకే కేటాయించారని తెలిసింది. తాజా షెడ్యూల్ నాన్‌స్టాప్‌గా జరుగుతుందని, ప్రభాస్‌పై కొన్ని యాక్షన్ ఘట్టాలతో పాటు కీలక సన్నివేశాలను తెరకెక్కించబోతున్నారని తెలిసింది. 1940 దశకం నాటి స్వాతంత్ర్య సంగ్రామం, రెండో ప్రపంచయుద్ధం తాలూకు ఘటనల నేపథ్యంలో తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడి పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై భారీ హైప్‌ని క్రియేట్ చేశాయి. ఇమాన్వి, మిథున్‌చక్రవర్తి, అనుపమ్‌ఖేర్, జయప్రద, భానుచందర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: విశాల్‌చంద్రశేఖర్, నిర్మాణం: మైత్రీ మూవీ మేకర్స్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, భూషణ్ కుమార్, రచన-దర్శకత్వం: హను రాఘవపూడి.

## కార్తి జోడీగా?

ప్రస్తుతం తమిళనాడు రాజకీయ పరిణామాలకు కథానాయిక త్రిష కేంద్రబిందువుగా మారింది. మరోవైపు ఆమె రాజకీయాల్లోకి రావాలంటూ అభిమానుల నుంచి ఒత్తిడి పెరుగుతున్నది. అయితే ఈ విషయాలేవీ పట్టించుకోకుండా కొత్త సినిమా సన్నాహాల్లో త్రిష బిజీగా ఉంది. తాజా సమాచారం ప్రకారం కార్తి జోడీగా ఈ భామ ఓ సినిమా చేయబోతున్నట్లు తెలిసింది. మోహన్‌రాజా దర్శకత్వంలో కార్తి కొత్త చిత్రాన్ని ఇటీవలే ప్రకటించారు. త్వరలో షూటింగ్ ప్రారంభంకానుంది. ఈ సినిమా కోసం కథానాయిక అన్వేషణలో ఉన్న చిత్రబృందం నయనతార, త్రిష పేర్లను ప్రముఖంగా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. నయనతార ప్రస్తు తం వరుస సినిమాలతో బిజీగా ఉండటంతో ఆమె డేట్స్ సర్దుబాటు అయ్యే అవకాశాలు లేవని అంటున్నారు. దాంతో ఈ సినిమాలో త్రిష ను నాయికగా ఖరారు చేయబోతున్నారని చెన్నై సినీ వర్గాల్లో వినిపిస్తున్న ది. ‘పొన్నియన్ సెల్వ న్’ చిత్రంలో కార్తి-త్రిష జోడీగా నటించారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి కాంబినేషన్ అభిమానుల్లో ఆసక్తినిరేకెత్తిస్తున్నది.









## అజిత్ రేసింగ్ జర్నీపై డాక్యుమెంటరీ

తమిళ అగ్ర హీరో అజిత్‌కు మోటార్‌స్పోర్ట్స్‌లో మంచి ప్రావీణ్యం ఉన్న విషయం తెలిసిందే. ప్రొఫెషనల్ రేస్‌కార్ డ్రైవర్ అయిన అజిత్ ఇప్పటికే పలు అంతర్జాతీయ రేసింగ్ పోటీల్లో కూడా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన రేసింగ్ జర్నీని ఆవిష్కరిస్తూ ‘గ్లాడియేటర్స్’ పేరుతో రూపొందించిన తాజా డాక్యుమెంటరీ త్వరలో థియేట్రికల్ రిలీజ్ కానుంది. బుధవారం ఈ విషయాన్ని వెల్లడిస్తూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఏ.ఎల్.విజయ్ దర్శకత్వంలో అజిత్ సతీమణి షాలిని ఈ డాక్యుమెంటరీని నిర్మించారు. మోటార్‌స్పోర్ట్స్ ప్రయాణంలో అజిత్ ఎదుర్కొన్న సవాళ్లు, పట్టుదలతో లక్ష్యాలను ఛేదించిన సంఘటనలను ఈ డాక్యుమెంటరీలో చూపించామని, అజిత్ జీవితం తాలూకు మరో కోణాన్ని ఆవిష్కరిస్తూ స్ఫూర్తివంతంగా ఉంటుందని దర్శకుడు ఏ.ఎల్.విజయ్ పేర్కొన్నారు. ఈ డాక్యుమెంటరీకి జీవీ ప్రకాష్‌కుమార్ సంగీతాన్నందించారు. ప్రస్తుతం అజిత్ తన 64వ చిత్రంలో నటిస్తున్నారు. అధిక్ రవిచంద్రన్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రానికి ‘డేర్‌డెవిల్’ అనే టైటిల్‌ను ఖరారు చేశారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com